తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

బుధవారం

18 మార్చి 2026

Follow :






## ఎన్ఎస్ఎస్ జాతీయ సమైక్యతా శిబిరం వివిధ సంస్కృతుల సమ్మేళనానికి వేదిక

**కొడంగల్, మార్చి 17(జనంసాక్షి):** కర్ణాటక రాష్ట్రం, ఆదికవి శ్రీ మహర్షి వాల్మీకి విశ్వ విద్యాలయం, రాయచూరులో జరిగిన ఎన్. ఎస్. ఎస్ జాతీయ సమగ్రతా శిబిరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఇస్లావత్ సోమ్లా కంటింజెంట్ అధికారిగా మరియు విద్యార్థి ఐ. ప్రవీణ్ కూడా పాల్గొన్నట్లు, ఒకే శిబిరంలో అధ్యాపకుడు మరియు విద్యార్థి పాల్గొనడం తమకు గర్వకారణమని ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు ఎన్ ఎస్. ఎస్ జాతీయ సమైక్యతా శిబిరం వివిధ సంస్కృతుల సమ్మేళనానికి చక్కని వేదిక అని ఇటువంటి శిబిరాల వల్ల భాషా సంస్కృతుల సమ్మేళనం జరిగి విద్యార్థులలో దేశ భక్తిని, జాతీయ సమైక్య తను పెంపొందింపజేసి తద్వారా దేశ సమగ్రతకు తోడ్పడుతాయన్నారు. ఈ శిబిరంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు మరియు కేరళ రాష్ట్రాలకు చెందిన ఎన్. ఎస్. ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ శిబిరంలో వివిధ రాష్ట్రాల ఆటలు, జానపద కళారూపాల ప్రదర్శన, వక్తృత్వం, వ్యాసరచన, ఏకపాత్రాభినయనం వంటి పోటీల నిర్వహణ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డా. ఇ. సోమ్లాకు కంటింజెంట్ అధికారులకు నిర్వహించిన 5కె రన్ లో మొదటి బహుమతి లభించగా దానిని రాయచూరు జిల్లా ఎస్. పి శాంతివీర్ చేతుల మీదుగా అందుకున్నారు. అదే విధంగా కళాశాలకు చెందిన విద్యార్థి ఐ. ప్రవీణ్ జానపద గానంలో తృతీయ బహుమతి పొందాడు. పాలమూరు విశ్వ విద్యాలయం విద్యార్థులు బోనాలు నృత్య ప్రదర్శనతో అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎన్. ఎస్. ఎస్ అధికారి డా. ఇ. సోమ్లా మరియు విద్యార్థి ప్రవీణ్ ను పి. యు వైస్ ఛాన్స్ లర్ ఆచార్య జి. యన్. శ్రీనివాస్, ఎన్. ఎస్. ఎస్ కోఆర్డినేటర్ డా. కె. ప్రవీణ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది మరియు విద్యార్థులు అభినందించారు.

# మిషన్ భగీరథ.. ఇదేంటి వ్యథ

- వారం రోజులుగా అందని మిషన్ భగీరథ నీళ్లు
- గ్రామాలలో బావి.బోరు నీళ్లే తాగునీరు
- ఇప్పుడే ఇలా ముందుందు ఎలా..?
- స్పందించని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు.ప్రజా ప్రతినిధులు



**ధారూర్ మర్చి 17(జనంసాక్షి)**

మండలంలో అప్పుడే తాగునీటి ఎద్దడి నెలకొంది.ఆర్ డబ్ల్యూఎస్ ఆధికారులేమో మిషన్ భగీరథ నీరు మరో రెండు.మూడు రోజులలో వస్తాయని ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తూ కాలం గడుపుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.గ్రామాల నుంచి ఎవరైనా ఫోన్ చేస్తే తప్ప ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వేసవి కాలం ప్రారంభం లోనే మండలంలోని పలు గ్రామాల్లో నీటి ఎద్దడి నెలకొంది. వారం రోజులుగా గ్రామాలకు నీళ్లు రావడం లేదని ఆయా గ్రామస్తులు ఆవేదనను వ్యక్తం చేశారు.దీంతో వ్యవసాయ బావులు బోర్లనుంచి నీళ్లు తెచ్చుకుంటున్నామని ప్రజలు అంటున్నారు.దీంతో లక్షల నిధులు వెచ్చించి నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకులు గ్రామాలలో అలంకార ప్రాయంగా దర్శనమిస్తున్నాయి. ప్రత్యామ్నాయంగా సింగల్ ఫేస్ మోటారుతో కొన్ని గ్రామాలలో గ్రామపంచాయతీ ల ట్యాంకర్ల ద్వారా ప్రజలకు నీళ్లు అందిస్తున్నామని గ్రామ పంచాయతీ కార్యదర్శులు పేర్కొంటున్నారు.గ్రామాల్లో మిషన్ భగీరథ నీళ్లు వారం రోజుల తరబడి రావడం లేదని ఆయా గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి మిషన్ భగీరథ నీళ్లు అందించాలని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు.ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వివరణ అడిగేందుకు జనంసాక్షి ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు.



# మరణాలు నిత్యకృత్యం.. మానవత్వమే మృగ్యం

### చిన్నచిన్న కారణాలతో హత్యలు..దాడులు • సంబంధాలను మరిచి బరితెగిస్తున్న మనుషులు





**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :** శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధితో ఆకాశానికి నిచ్చెనలు వేస్తున్నాడు మానవుడు అనుకోవడంలో అతిశయోక్తి లేదు, కానీ అదే మానవుడు మానవ సంబంధాలను తెగమింగేస్తున్నాడు. మానవ సంబంధాలు అంతరించిపోతూ నేరాలు ఘోరాలకు పాల్పడుతున్నాడు. వెనుకటికి ఓ గ్రామంలో ఓ వ్యక్తి చనిపోయాడంటే అయ్యో అంటూ ఆ చావు కేక విని గుండెలు అదిరిపోయేవి. కానీ నేడు ఒకే గ్రామంలో ఒక వ్యక్తి మరణించి ఆ వ్యక్తి దినవారాలు కాకముందే మరో వ్యక్తి మరణించడంతో తొమ్మిది రోజులకు జరగాల్సిన దినవారాలు ఐదు రోజులకే జరుగుతున్నాయి. కారణం ఒకరి తరువాత మరొకరు మరణించడం వల్ల మానవ సంబంధాలు అంతరించి పోయి నేరాలకు ఘోరాలకు పాల్పడుతున్నడు. మానవుడు ఇప్పుడు ఇదే నయా ట్రెండ్‌గా కొనసాగుతుంది. ఎక్కడ చూసినా చావులు దినవారాల నయా ట్రెండు మాత్రమే కనిపిస్తున్నది. ఆస్తికోసం అన్న తమ్ముడిపై దాడి చేసి ప్రాణాలు తీస్తే.. మద్యం సేవించడానికి భార్య డబ్బులు ఇవ్వడం లేదని బ్లేడుతో భార్యపై దాడి చేసిన భర్తల ఘాతుకాలు కండ్లకు కట్టినట్టు కనిపిస్తున్నాయి. కొందరు వ్యక్తులు ఉన్మాదులుగా మారి వ్యక్తులపై దాడి చేస్తున్న ఘటనలు కూడా కనిపిస్తున్నాయి. కొందరైతే అకస్మాత్తుగా గుండెపోటుతో మరణిస్తున్న మరణాలు కూడా కనిపిస్తున్నాయి. రోజు రోజుకు మరణాల సంఖ్య పెరుగుతుందే తప్ప లెక్కలేసుకోవడానికి లెక్కలు సరిపో వడం లేదు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఓ ఆర్టీసీ డ్రైవర్‌పై కొందరు వ్యక్తులు దారుణంగా దాడికి పాల్పడ్డారు. జిల్లేడు చౌదర్‌గూడ మండల పరిధిలోని పీర్జాపూర్ గ్రామంలో సొంత అన్న వెంకటయ్యపై ఆస్తి వివాదంలో తమ్ముడు డాడీ చేసిన ఘటనలో అక్కడికక్కడే అన్న మృతి చెందడం, ఇదే క్రమంలో కొందుర్గ్ మండల పరిధిలోని ఉమ్మెంత్యాల గ్రామానికి చెందిన కాళ్లపురం నర్సింలును సొంత అన్న దాడి చెయ్యడం వంటి ఘటనలు నిత్యకృత్యం. గంగన్నగూడ గ్రామానికి చెందిన పసుల అమృతపై భర్త యాదయ్య బ్లేడుతో దాడికి పాల్పడ్డాడు. మరో ఆస్తి వివాదంలో వీరన్నపేట గ్రామానికి చెందిన జోగు భీమయ్యపై తమ్ముడు సత్తయ్య రాళ్లతో దాడి చేయడంతో కాలు చెయ్యి విరిగిపోయాయి. ఎక్కడ చూసినా నేరాలు ఘోరాలు మద్యం సేవించి సాటి మనుషులపై మహిళలపై దాడులు కొనసాగుతున్న దుస్థితి నెలకొంది. చట్టం అంటే కనీసం భయం అనే స్థితిలో కూడా లేకుండా పోయారన్న చర్చ సహజంగానే మొదలైంది సమాజంలో..!



## రైతులు ఇబ్బందులు పడుతున్నారు

### బీజేపీ మండల అధ్యక్షుడు యాదిష్

**మహేశ్వరం,మార్చి17(జనంసాక్షి) :** రైతులకు సకాలంలో రైతు భరోసా నిధులు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మహేశ్వరం మండల బీజేపీ అధ్యక్షుడు యాదిష్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం హామీలను నెరవేర్చాలని మంగళవారం మహేశ్వరం డిప్యూటీ తహశీల్దార్ నరేష్ కు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు యాదిష్ మాట్లాడుతూ...భూ భారతి ద్వారా వచ్చిన దరఖాస్తుల సమస్యలకు నేటికి కూడా పరిష్కారం కాలేదన్నారు.రైతులు పెట్టుబడి కోసం అప్పులు చేస్తున్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పోతర్ల సుదర్శన్ యాదవ్,జిల్లా కార్యదర్శి యాదయ్య గౌడ్,దేశ్యా నాయక్, వనంపల్లి శ్రావణ్, ఉపేందర్, పాండు, మాధవ్, రఘువీర్, భారత్, దేవేందర్, శివ సాయినాథ్,ప్రకాష్,యాదయ్య,కన్నయ్య పాల్గొన్నారు.

# ఉప్పల్‌లో సైబర్ మోసం



**ఉప్పల్ మార్చి 17 (జనంసాక్షి):** స్టాక్ మార్కెట్ పేరుతో రూ.35,000 దోచుకున్న మోసగాళ్లు హైదరాబాద్ నగరంలోని ఉప్పల్ ప్రాంతంలో మరోసారి సైబర్ మోసం వెలుగుచూసింది. స్టాక్ మార్కెట్‌లో అధిక లాభాలు వస్తాయని ఆశ చూపించి, నమ్మబలికి సైబర్ నేరగాళ్లు రూ.35,000 వరకు మోసం చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఉప్పల్‌కు చెందిన ఒక వ్యక్తి దగ్గర గుర్తు తెలియని వ్యక్తులు సోషల్ మీడియా, మెసేజింగ్ యాప్‌ల ద్వారా సంప్రదించారు. తాము స్టాక్ మార్కెట్ నిపుణులమని పరిచయం చేసుకుని, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందేలా మార్గనిర్దేశం చేస్తామని నమ్మించారు. ప్రారంభంలో చిన్న మొత్తాల్లో పెట్టుబడి పెట్టిస్తూనే, ఆ మొత్తాలపై లాభాలు వచ్చినట్లు చూపిస్తూ విశ్వాసాన్ని గెలుచుకున్నారు. దీంతో మోసపోయిన బాధితులు దశలవారీగా మొత్తం రూ.35,000 వరకు వారి సూచనల మేరకు ట్రాన్స్‌ఫర్ చేసింది. అయితే, తర్వాత లాభాలు ఇవ్వకపోవడంతో పాటు, అతను సంప్రదించేందుకు ప్రయత్నించినప్పుడు స్పందించకపోవడంతో మోసం జరిగినట్లు గ్రహించింది. తక్షణమే ఉప్పల్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించిన బాధితురాలు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సైబర్ క్రైమ్ పోలీసులు ఈ ఘటనపై సాంకేతిక ఆధారాలను సేకరిస్తూ నిందితులను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు. స్టాక్ మార్కెట్, క్రిప్టో వంటి పెట్టుబడుల పేరుతో వచ్చే తెలియని కాల్స్, మెసేజింగ్ లింకులను నమ్మవద్దని సూచించారు. అధికారిక సంస్థల ద్వారా మాత్రమే పెట్టుబడులు పెట్టాలని, అనుమానాస్పద లావాదేవీలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఉప్పల్‌లో చోటుచేసుకున్న ఈ ఘటనతో స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

## అనాజ్‌పూర్‌లో ఎఫ్‌టీఎల్‌లో అక్రమ రోడ్డు నిర్మాణం : సిపిఎం ఆందోళన



**అబ్దుల్లాపూర్ మెట్టు, (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా అనాజ్‌పూర్ గ్రామం లోని వేముల కత్వ -- ఇందిరా సాగర్ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో జీనియ స్ రియల్ ఎస్టేట్ సంస్థ భారీగా రోడ్డు నిర్మాణం చేపట్టడంపై సిపిఎం పార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు సిపిఎం అబ్దుల్లాపూర్ మెట్టు మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రాంతాన్ని పర్యటించి నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో ఇరిగేషన్ శాఖ డీఈ ఆంజనేయులు మంగళవారం సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో రోడ్డు నిర్మాణం జరుగుతున్నది నిజమేనని నిర్ధారించిన ఆయన, ఈ తరహా అక్రమాలను తీవ్రంగా ఖండించారు. ఎంతటి ప్రభావశీలులు ఉన్నా చట్టవిరుద్ధంగా ఎఫ్‌టీఎల్‌లో రోడ్లు వేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నరసింహ మాట్లాడుతూ, చెరువు కబ్జాపై ఇప్పటికే కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్‌లకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు తగిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. వెంటనే స్పందించి ఎఫ్‌టీఎల్‌లో నిర్మించిన రోడ్లను తొలగించి చెరువులను రక్షించాలని డీఈని కోరారు. అలాగే, అక్రమ నిర్మాణాలను తక్షణం తొలగించకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అఖిలపక్ష కమిటీ ఏర్పాటు చేసి ఉధృతమైన పోరాటాలు చేపడ తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యు లు వరకాల ముత్యాలు, కావలి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కరాటేలో ప్రతిభ




**షాబాద్, మార్చి 17(జనంసాక్షి) :** ఆత్మరక్షణ విద్యను అభ్యసించడం వారి క్రమశిక్షణ మానసిక వికాసం కు ఎంతో తోడ్పడుతుందని షాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా షాబాద్ పిఆర్ఆర్ఎం స్టేడియంలో కరాటే శిక్షణ పొందుతున్న దరహాస్ కు షాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి, కరాటే కోచ్ నర్సింలు కరాటే బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డాన్ సర్టిఫికెట్ ను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సమ్మెట పూర్ణచంద్ర, ఈర్లపల్లి మహేష్ పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ సాగుపై రైతులు దృష్టి సారించాలి

- షాబాద్ మండల వ్యవసాయ అధికారి దండెం విజయచంద్ర




**షాబాద్, మార్చి 17(జనంసాక్షి) :** ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు పండించే ప్రకృతి, సేంద్రీయ వ్యవసాయంపై రైతులు దృష్టి సారించాలని షాబాద్ మండల వ్యవసాయ అధికారి దండెం విజయచంద్ర అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నాగర్ కుంట రైతులు ప్రకృతి వ్యవసాయ సాగుకు ఎంపిక కావడంతో మాచనపల్లి రైతు వేదికలో నాగర్ కుంట రైతులకు కేంద్ర ప్రభుత్వ పథకం నేషనల్ మిషన్ ఫర్ నేచురల్ ఫార్మింగ్ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ పాలమాకుల మల్లయ్య తో కలిసి రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించి, ఎంపికైన రైతులకు కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తక్కువ ఖర్చుతో రైతులు ప్రకృతి వ్యవసాయం చేసి ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులను పండించి అధిక లాభాలను పొందవచ్చు అన్నారు. నాగరకుంట లో 125 మంది రైతులు ప్రకృతి వ్యవసాయానికి ఎంపిక అయ్యారని, వారికి ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన కిట్లను అందజేశామన్నారు. ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన ముడిపదార్థాలు, సహజంగా లభించే ఘనామూర్తం, జీవామృతం లాంటివి పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 125 మంది రైతుల దగ్గర మట్టి నమూనాలు సేకరించి వారికి భూపరీక్ష పత్రాలను అందజేశామన్నారు. భూపరీక్ష ఫలితాలను బట్టే సమతుల్యతలను పాటిస్తే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. విరివిగా రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి ప్రకృతిలో సహజంగా లభించే సహజ వనరులను ఉపయోగించి ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి గాయత్రీ, క్రిషిసఖి శ్రీలత, రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు వచ్చాక గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది

**జిల్లేడు చౌదరిగుడా (జనంసాక్షి):** మెడ కాయలో తలకాయ లేని దద్దమ్మలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పనులను జీర్ణించుకోలేకపోతున్నారు. జిల్లేడు చౌదరి గూడ మండల పరిధి ఏదిరా గ్రామంలో ఎవరో ఒక వ్యక్తికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదని టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన ఆరోపణలకు ఆ గ్రామ కాంగ్రెస్ నాయకులు నవీన్ రెడ్డి తల తెగిపడేలా సమాధానం ఇచ్చారు. ఏదిరా గ్రామమాజీ సర్పంచ్ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పై ఫైర్ అయ్యారు ఆ వ్యక్తి ఇందిరమ్మ ఇల్లుకు దరఖాస్తు పెట్టుకోలేదు అలాంటప్పుడు తనకు ఇల్లు ఏ విధంగా వస్తుంది ఎల్ వన్ లిస్టులో, తన పేరు కూడా కనిపించదు ఎల్‌టులో చూస్తే కూడా తన పేరు లేదు అలాంటప్పుడు ఏమి చూసుకోకుండా ఊరడి కృష్ణయ్య పేరుపై ఇందిరమ్మ ఇల్లు వచ్చిన కాంగ్రెస్ నాయకులు ఇవ్వలేదని ఎలా చెప్తారు నవీన్ రెడ్డి అని ఫైర్ అయ్యారు మీరొక బాధ్యతగల ప్రజాప్రతినిధిగా ఉన్నారు అది మర్చిపోయి తలకాయ పనిచేయక చిల్లరగా మాట్లాడడం ఏమాత్రం బాగాలేదని అన్నారు గత నీ ప్రభుత్వంలో ఏ గ్రామానికి ఒక్క ఇల్లు అయినా ఇచ్చారా చూపిస్తారా నవీన్ రెడ్డి అంటూ మండి పడ్డారు అదేవిధంగా సీనియర్ నాయకుడు రవి మాట్లాడు తూ. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు బాగానే అందుతు న్నాయి కొత్త రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు, కళ్యాణ లక్ష్మి, రైతు రుణమాఫీ, వృద్ధాప్య పింఛన్లు, ఉచిత బస్సులు, ఉచిత కరెంటు, ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి ఇంత బాగా కాంగ్రెస్ ప్రభుత్వం



ప్రజలకు అందిస్తుంటే కడుపు బ్బరం లేసే దద్దమ్మలు ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. మీరు దిక్కుమా లిన పార్టీలో ఉండి చంచగాడిలాగా తయారయ్యారు ఇదే తీరు మరల రిపీట్ అయితే గ్రామాల్లో నిన్ను తిరగనివ్వం అని రవి పేరయ్యారు.

# ఆర్కే నగర్‌లో ప్రభుత్వ పాఠశాల కోసం సిపిఐ డిమాండ్

- ప్రమాదకరంగా బడి పిల్లల ప్రయాణం పట్ల ఆందోళన
- సిపిఐ అబ్దుల్లాపూర్ మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్

**అబ్దుల్లాపూర్ మెట్ (జనంసాక్షి):** అబ్దుల్లాపూర్ మెట్ మండలం, ఆర్కే నగర్‌లో ప్రభుత్వ పాఠశాల లేకపోవడం వల్ల చిన్నారులు ప్రతిరోజూ ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణం చేయాల్సి వస్తోందని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం సిపిఐ ఆర్కే నగర్ శాఖ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారికి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్ మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్ మాట్లాడుతూ, వేలాది నిరుపేద కుటుంబాలు నివసిస్తున్న ఆర్కే నగర్‌లో ప్రభుత్వ పాఠశాల లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. చిన్న వయసు పిల్లలు ప్రతిరోజూ అన్నారం, మర్రిపల్లి, నాగోల్ ప్రాంతాల్లోని పాఠశాలలకు వెళ్లేందుకు ఆటోలు, ఆర్టీసీ బస్సుల్లో పరిమితికి మించి ప్రయాణం చేస్తున్నారని, ఇది వారి ప్రాణాలకు



ముప్పుగా మారుతోందని తెలిపారు. ఇరవై ఏళ్ల క్రితమే ఏర్పడిన ఆర్కే నగర్‌లో విద్యార్థుల సంఖ్య ఒక పాఠశాలకు సరిపడా ఉన్నప్పటికీ, ఇప్పటివరకు ప్రభుత్వం స్పందించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇతర రంగాలపై ఖర్చులతో పోలిస్తే విద్యపై ఖర్చు పెద్దది కాదని, కనీసం వచ్చే విద్యా సంవత్సరంలో అయినా ఆర్కే నగర్‌లో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఆర్కే నగర్ శాఖ కార్యదర్శి భైరగోని రాజు గౌడ్, సహాయ కార్యదర్శి పేరాల గోపి పాల్గొన్నారు.

## సూర్య పాల్తె తండాకు కరెంట్ కొరత సాల్వ్ చేసిన సర్పంచ్ చందు నాయక్

**జిల్లేడు చౌదరిగూడ (జనంసాక్షి):** జిల్లేడు చౌదరిగూడ మండల పరిధి ధర్మ తండా గ్రామ సర్పంచ్ చందు నాయక్ గ్రామస్తులకు కరెంటు కొరత సాల్వ్ చేశారు. రైతులపొలాల దగ్గర త్రి ఫ్లేస్ విద్యుత్ వైర్లు కిందికి ఉండడంతో రైతులు ఇబ్బందులకు గురయ్యారు అది గమనించిన సర్పంచ్ విద్యుత్ అధికారి ఏఈ నరసింహులుతో మాట్లాడి వెంటనే పోల్స్ తెపించి కలెక్షన్ ఇప్పించారు ఇందుకు గాను ఏఈ నరసింహులు పై సర్పంచ్, గ్రామస్తులు హార్షం వ్యక్తం చేశారు. సర్పంచ్ ను గ్రామస్తులు అభినందించారు.



## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

### సర్పంచ్ కాట్రావత్ చప్లి భాస్కర్ నాయక్



**కేశంపేట మార్చి 17 (జనంసాక్షి) :** ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో గ్రామంలో ఏండ్ల తరబడి నెలకొని ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని సర్పంచ్ కాట్రావత్ చాప్లి భాస్కర్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని పుట్టోని గూడ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యుత్ శాఖ ఏఈ ఈశ్వర్ తో కలిసి సర్పంచ్ చప్లి భాస్కర్ నాయక్ గ్రామంలో విద్యుత్ మరమ్మత్తు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి వైర్లను అమర్చారు. గ్రామంలో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యలను గ్రామస్తులు తన దృష్టికి తేవాలని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వేముల రాజు, లైన్మెన్ అంజయ్య, వార్డు సభ్యులు పట్నం కుమార్ , విజయ కృష్ణ , గ్రామస్తులు జె. లింగం, టి. యాదయ్య, తోకల మల్లయ్య, జంగయ్య, పి. రాజు, పాల్గొన్నారు.

## ఈనెల 19న ఉగాది పండుగను ప్రజలు జరుపుకోవాలి

### పురోహితులు జోషి సత్యనారాయణ రావు



**బొంరాస్ పేట, (జనంసాక్షి):** శ్రీ పరభవ నామ సంవత్సర ఉగాది పండుగను ప్రజలు ఈనెల 19న గురువారం రోజు జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సమైక్య విధ్వత్ సభ స్పష్టం చేయడం జరిగిందని మండల కేంద్రానికి చెందిన పురోహితులు జోషి సత్యనారాయణరావు తెలిపారు.వేద పండితుల నిర్ణయం ప్రకారం ఉగాది పండుగ గురువారమే జరుపుకోవాలని నిర్ణయించడం జరిగిందని,సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారం, వదంతులను నమ్మవద్ద న్నారు.ఈ విషయంలో భక్తులు ఎలాంటి సందేహాలు చెందకుండా శాస్త్రోక్తంగా ఉగాది పండుగను జరుపుకోవాలని కోరారు.

## భూమి కోల్పోతున్న రైతులతో అవగాహన సదస్సు

**జిల్లేడు చౌదరి (జనంసాక్షి):** రేడియల్ రోడ్డు భూ బాధితులతో షాద్నగర్ ఆర్డిఓ సదస్సు నిర్వహించబోతున్నారు. జిల్లేడు చౌదరి గూడా మండల పరిధిలో లాచం పేట్ నుంచి వచ్చే ఏరియల్ రోడ్డులో భూమి పోతున్న రైతులతో బుధవారం నాడు రెవెన్యూ అధికారులు సదస్సు పెట్టానున్నారని తహసీల్దార్ జగదీశ్వర్ పేర్కొన్నారు.

## సేంద్రీయ వ్యవసాయంతో అధిక దిగుబడులు

### జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ

**శామీర్ పేట, (జనంసాక్షి):** సేంద్రీయ వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధించ వచ్చని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ రైతులకు సూచించారు. మంగళవారం మూడుచింతలపల్లి రైతు వేదికలో వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, సేంద్రియ వ్యవసాయం, ప్రకృతి వ్యవ సాయం పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు ఆధునిక పరిజ్ఞానంతో సేంద్రీయ వ్యవ సాయం నిర్వహించి అధిక దిగుబడులు పొందా లన్నారు. రసాయనిక ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాలని సూచించారు. సేంద్రియ ఎరువులు ఏ విధంగా వాడాలో రైతులకు అవగాహన కల్పించారు. మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్, మూడు చింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జామ్ రవి ల చేతుల మీదుగా రైతులకు సేంద్రియ వ్యవసాయం క్యాలెండర్లు, డైరీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ వెంకట్ రాం రెడ్డి, వ్యవసాయాధికారి ప్రవీణ, కౌన్సిలర్ నీరజ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, నాయకులు బండి జగన్నాథం, భూమేష్, నెల్లూట్ల ఆంజనేయులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



### మరకత శివాలయంలో

## మంత్రి దామోదర రాజనర్సింహ...



**శంకర్ పల్లి, మార్చి 17(జనంసాక్షి):** మండలంలోని చందిప్ప గ్రామంలో వెలిసిన మరకత శివలింగాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మంత్రికి ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి శాలువాతో సన్మానించి మరకత శివలింగం చిత్రపటాన్ని బహుకరించారు.ఈ కార్యక్రమంలో హనుమంతు,ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక శిక్షణ అందించేందుకు నాగిరెడ్డిపల్లి గ్రామం ఎంపిక



**బొంరాస్ పేట, (జనంసాక్షి):** ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ అందించేందుకు గాను మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామం ఎంపిక కావడం జరిగిందని ఏడిఏ శంకర్ రాథోడ్ అన్నారు.మంగళవారం రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయంకు సంబంధించి రైతులకు కిట్లు అంద జేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న వ్యవసాయ పద్ధతులకు అనుగుణంగా రైతులు ప్రకృతి వ్యవసాయం దిశగా అడుగులు వేయాలన్నారు.త్వరలో కిట్లు అందజేసిన నాగిరెడ్డిపల్లి గ్రామ రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పోలప్ప, ఏవోలు పవన్, స్వాతి, శైలజ,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

### అధికారుల నిర్లక్ష్యం..

## ఉద్యోగుల జీతాలకు గ్రహణం

### ఫిబ్రవరి నెల జీతాలు అందక ఉపాధ్యాయుల ఆందోళన

**బొంరాస్ పేట, మార్చి 17 (జనంసాక్షి):** అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఉద్యోగుల జీతాలకు గ్రహణం పట్టిందని ఫిబ్రవరి నెల జీతం అందక పోవడంతో మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా తపస్ వికారాబాద్ జిల్లా గౌరవ అధ్యక్షుడు బాకారం మల్లయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగ ,ఉపాధ్యాయుల వివరాలను ఐఎఫ్ఎమ్ఐఎస్ వెబ్ సైట్ లో ఉద్యోగుల ఆధార్ కార్డులో ఉన్న వివరాలను సరిపోల్చుకోవాలని ప్రభుత్వం గత నాలుగు నెలల క్రితము డిడివోలకు సూచనలు జారీ చేయడం జరిగిందని అధికారుల నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 221 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఫిబ్రవరి నెల జీతం నిలిచిపోయిందన్నారు.బొంరాస్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సుమారు 15 మంది ఉపాధ్యాయులు ,మండల పరిధిలోని మరో 20 మంది ఉపాధ్యాయులకు జీతం జమ కాలేదని వాపోయారు.జీతాలు పడకపోవడంతో ఉగాది, రంజాన్ వంటి పండుగలకు పస్తులు ఉండాల్సిందేనా అని పలువురు ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంలో ప్రభుత్వము స్పందించి డిడివోలకు ఎడిట్ ఆప్షన్ ఇచ్చి ఫిబ్రవరికి సంబంధించిన వేతనం విడుదల అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిల్ కుమార్, పాల్గొన్నారు.



### వృత్తిదారుల సంక్షేమానికి

## 25 వేల కోట్లు కేటాయించాలి

### చేతి వృత్తి దారుల సమన్వయ కమిటీ



**ముషీరాబాద్ మార్చ్ 17 (జనంసాక్షి):** రాష్ట్ర బడ్జెట్లో వృత్తిదారుల సంక్షేమానికి 25 వేల కోట్లు కేటాయించాలని చేతి వృత్తి దారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ అధ్యక్ష, కార్యదర్శి నాయకులు యం.వి రమణ, గోరెశీకల నర్సింహా , లెల్లెల బాలకృష్ణ, పైళ్ల ఆశయ్యలు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్, ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద రాష్ట్ర బడ్జెట్లో వృత్తిదారుల సంక్షేమానికి 25వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బడ్జెట్లో కేటాయిం చిన నిధులను మొత్తం ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో వృత్తిదారులకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలన్నారు. వృత్తి దారులందరికీ పెన్షన్, ఎక్స్ గ్రేషియా ఇవ్వాలన్నారు, బీసీ సబ్ ప్లాన్ చట్టంచేయాలన్నారు. అదేవిధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వర్గీకరించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం నాయకులు మత్స్య ఫెడరేషన్ చైర్మన్ కొప్పు పద్మ, వివిధ సంఘాల నాయకులు ఉడుత రవీందర్ ఏదునూరి మాదర్, వనం శాంతి కుమార్, గంజి మురళి, చాంద్ పాషా, ప్రసాదం విష్ణు, అమీర్ పేట మల్లేష్, వివిధ జిల్లాల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**కేశంపేట (జనంసాక్షి):** మండల పరిధిలోని మంగళి గూడా గ్రామ పంచాయతీలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు ఐదు లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ కొట్టం నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలో మౌలిక సదుపాయాల రూపకల్పనే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీను, మాజీ వార్డు సభ్యులు బాల్ రెడ్డి, గ్రామస్తులు ఎల్లారెడ్డి, పర్వతరెడ్డి , రంగారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ప్రకాష్ చారి పాల్గొన్నారు.

## రోడ్డుపై మురుగు పరుగు



**ధారూర్ మార్చి 17(జనంసాక్షి):** సిసి రోడ్డుపై మురుగు పరుగులు పెడుతున్న నాటినుండి నేటి వరకు అధికారులు.పాలకులు ఎవరు పట్టించుకోలేదని ప్రజలు వాపోతున్నారు.మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో కమ్మరి రామచంద్రయ్య.ఇంటివద్ద సిసి రోడ్డుపై మురుగు ప్రజలకు ఇబ్బందిగా మారింది.సాయంత్రం అయితే చుట్టు పక్కల ఇండ్లలకు దుర్వాసన వస్తుందని చుట్టుపక్కల ఇండ్ల వారి కష్టాలు అన్ని ఇన్ని కావు అలాగే అల్లాపూర్ గ్రామానికి ప్రధాన రహదారి ఇదే కావడం విశేషం. మురుగు రోడ్డుపై నిలవడంతో దోమలు పెరుగుతున్నాయని దోమకాట్లతో అనారోగ్యానికి పాలవుతున్నామని పలువురు వాపోతున్నారు.పాలకులు పట్టించుకోని రోడ్డుపై నిలిచిన మురుగును తొలగించాలని కాలనీవాసులు కోరుకుంటున్నారు.

## షాబాద్ మండల
## యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా పార్వతి భాస్కర్



**షాబాద్, మార్చి 17 (జనంసాక్షి) :** షాబాద్ మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా నియామక పత్రాన్ని చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామెన భీమ్ భరత్ చేతుల మీదగా తీసుకున్నట్లు మంగళవారం ప్రకటనలో తెలిపారు. సందర్భంగా మాట్లాడుతూ ... యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి ఆశీస్సులతో ఈ అవకాశం వచ్చిందన్నారు. యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గా నాకు బాధ్యతలు కల్పించిన కాంగ్రెస్ పార్టీకి చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ భీమ్ భరత్ కు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో ప్రజలకు అందుబాటులో ఉండి పార్టీ సేవలు అందరికీ అందే విధంగా చూస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చెన్నయ్య, సురేందర్ ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మన గ్రామాభివృద్ధిపై స్పీకర్
## ప్రసాద్ కుమార్ ప్రత్యేక అభిమానం
### గ్రామ సర్పంచ్ రామేశ్వర్



**మర్పల్లి (జనంసాక్షి)** మర్పల్లి గ్రామాభివృద్ధిపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యేక అభిమానం చూపుతున్నారని, ఆయన చెరువు వల్లే ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న రోడ్లు పరిష్కారం అవుతున్నాయని గ్రామ సర్పంచ్ రామేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్ యాదవ్ లు అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలో 1వ వార్డులో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించడమే మా ప్రథమ ప్రాధాన్యత అని వారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి లక్ష్మీకాంత్ ఉప సర్పంచ్ కొప్పుల ప్రభు, మాజీ ఎంపిటిసి శేఖర్ యాదవ్, మాజీ సర్పంచ్ పాండు నాయక్, వార్డ్ మెంబర్లు భరత్, బక్క మహిపాల్ ,దామోదర్, వినోద్ స్వామి, కాంగ్రెస్ నాయకులు నర్సింలు యాదవ్, శ్రీనివాస్ గుప్తా, రవీందర్ రెడ్డి, మైపాల్ రెడ్డి, పంతులు బావి శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం చేసిన
## ఎంసి పల్లి మున్సిపల్ చైర్మన్ జాం రవి

**శామీర్ పేట, మార్చి 17 (జనంసాక్షి) :**మున్సిపల్ చైర్మన్ జామ్ రవి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. మంగళవారం మూడుచింతలపల్లి మున్సిపల్ లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన బండి ముత్యాలమ్మ అనా రోగ్యంతో మృతి చెందారు. విషయం తెలిసిన మున్సిపల్ చైర్మన్ జామ రవి వెంటనే మృతురాలి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అంత్యక్రియలకు పదివేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నీరజ్ గౌడ్, మాజీ సర్పంచ్ సింగం ఆంజనేయులు , మాజీ ఎంపీటీసీ పారుపల్లి నాగరాజు, నాయకులు చిన్నలచ్చ శ్రీనివాస్, బండి జగన్నాథం, బందెల ప్రభాకర్, పాల్గొన్నారు.



# రాష్ట్రంలోని విద్యారంగానికి 30% బడ్జెట్ కేటాయించాలి

### ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కార్యదర్శి మాల చందు

**చేవెళ్ల, మార్చి 17 (జనంసాక్షి):** రాష్ట్రంలోని విద్యారంగానికి కనీసం 30 శాతం బడ్జెట్ కేటాయించాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కార్యదర్శి మాల చందు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే మార్చి 20న ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి కనీసం 30శాతం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ.. విద్యార్థుల రూ.7,500/-కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయిం బర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు. ముఖ్యంగా విద్యాశాఖకు ఇప్పటివరకు పూర్తిస్థాయి మంత్రి నియామకం జరగకపోవడం వల్ల విద్యారంగానికి సంబంధించిన అనేక కీలక నిర్ణయాలు ఆలస్యమవుతున్నాయని తెలిపారు. వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యారంగ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించాల్సి వస్తుందని తెలిపారు. ఇంకా రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ లు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ ఆలస్యం కావడం వల్ల అనేక మంది విద్యార్థులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువు కొనసాగించడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కొన్ని సందర్భాల్లో ఫీజులు చెల్లించలేక విద్యార్థులు కళాశాలలకు హాజరు కాలేకపోతున్న పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్‌లో ఉన్న అన్ని స్కాలర్షిప్ లు, ఫీజు



రీయింబర్స్మెంట్లను విడుదల చేయడంతో పాటు విద్యారంగానికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలలో ఆందోళనలు చేపడతామని తెలిపారు.

## రైతు భరోసా పథకం దరఖాస్తుకు ఇదే చివరి తేదీ



**మర్పల్లి (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా పథకం కింద కొత్తగా పాస్ పుస్తకం పొందిన రైతులు నుండి దరఖాస్తులు స్వీక రిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ మంగళవారం పేర్కొన్నారు. వ్యవసాయ పెట్టుబడి సహాయం 28 ఫిబ్రవరి 2026 వరకు కొత్తగా పాస్ పుస్తకం గల రైతులు దరఖాస్తు పెట్టుకోవడానికి అవసరమైన పత్రాలతో స్థానిక క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారికి సమర్పించాలని తెలిపారు. పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్, బ్యాంకు సేవింగ్ ఖాతా పుస్తకం జిరాక్స్ తో పాటు దరఖాస్తు ఫామ్ తో కూడిన దరఖాస్తును సమర్పించాలన్నారు. ఈ దరఖాస్తులు స్వీకరణ ఆఖరి తేదీ 25 మార్చి 2026 వరకు దరఖాస్తులను తీసుకుంటామన్నారు.

## ముందస్తు జాగ్రత్తలతో సురక్షిత గమ్యం సాధ్యం
### కోట్ పల్లి ఎస్ఐ శైలజ



**కోట్ పల్లి మార్చి 17(జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వము నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మంగళవారం కోట్ పల్లి మండల పరిధిలోని బర్వాద్ గ్రామంలో ట్రాఫిక్ రూల్స్ పై కోట్ పల్లి ఎస్ఐ శైలజ ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎస్ఐ శైలజ మాట్లాడుతూ...... మానవ తప్పిదాల వల్ల అధికంగా రోడ్డు ప్రమాదాలు సంభవించి ఎంతో మంది ప్రాణాలు కోల్పోతు న్నారని ఏ ఒక్కరూ రోడ్డు ప్రమాదంలో ప్రాణం కోల్పోకూడదు అనేది పోలీస్ శాఖ లక్ష్యమని. ప్రయాణ సమయంలో ముందస్తు జాగ్రత్తలతో సురక్షిత గమ్యం సాధ్యం అవుతుంది అన్నారు, డిఫెన్సివ్ డ్రైవింగ్ చేయాలి, మొబైల్ మాట్లాడు తూ వాహనం నడపవద్దు, మైనర్ డ్రైవింగ్ తో మీకు ఎదుటి వారికి ప్రమాదం సంభవిస్తుంది అన్నారు. రోడ్డుకు లెఫ్ట్ సైడ్ డ్రైవింగ్ ఆల్ వేస్ రైట్ అని. మనం క్షేమంగా ఉంటేనే అనుకున్న లక్ష్యాలు సాధిస్తాం. రోడ్డు ప్రమాదాల్లో వికలాం గులు అయితే జీవితం వ్యర్థం అవుతుంది, లక్ష్యం ఆవిరౌతుంది. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో వాహనం నడిపే వారు వెనక కూర్చుని ఉన్నవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలి, కార్లు పెద్ద వాహనాల్లో ప్రయాణిం చేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలి అని కోరారు. మైనస్ డ్రైవింగ్ చేయడం వల్ల వాహనం నడిపేవారు ఇతరులు కూడా ప్రమాదంలో పడతారని. మద్యం మత్తులో వాహనాలు నడపకూడదని సూచించారు. అతివేగంగా వాహనాల నడపడం ప్రమాదం అన్నారు. ప్రతి వాహనానికి అన్ని అనుమతి పత్రాలు కలిగి ఉండాలని వాహనదారుడు లైసెన్స్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సూచిం చారు. సైబర్ నేరాలపై గంజాయి మహమ్మారి పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటప్ప, కానిస్టేబుల్ మొహిజ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆర్ గ్యారంటీల స్కీమ్ ఎక్కడ..?

- బిజెపి అడిగ్మెట్ డివిజన్ అధ్యక్షులు పాశం సాయి కృష్ణ యాదవ్
- ముషీరాబాద్ ఎమ్మార్వో ఆఫీస్ ముందు నిరసన
- ఎమ్మార్వో కు వినతిపత్రం



**ముషీరాబాద్, (జనంసాక్షి):** ఆరు గ్యారెంటీ ల హామీతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి, ఆ గ్యారంటీ లను విస్మరించిందని బిజెపి డివిజన్ అధ్యక్షులు పాశం సాయికృష్ణ యాదవ్ విమర్శించారు. ఈ మేరకు మంగళవారం ముషీరాబాద్ ఎమ్మార్వో కార్యాలయం ముందు ఆరు పథకాల అమలుకై బిజెపి శ్రేణులు నిరసన చేపట్టారు. అనంతరం గ్యారంటీల స్కీములను అమలు చేయాలని కోరుతూ ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా ఆరు గ్యారెంటీల అమలు ఎక్కడ అని ప్రశ్నించారు. అర్హులైన ప్రజలు సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ది చేకూరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పథకాలు ప్రారంభించి సరైన విధంగా ప్రభుత్వం అమలు చేయడం లేదని మండిపడ్డారు.

## మౌలాలి ఇఫ్తార్ విందులో పాల్గొన్న కేటీఆర్

**మల్కాజిగిరి మార్చి17(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రం భిన్నత్వంలో ఏకత్వానికి, గంగా-జమునా తహజీబ్‌కు నిదర్శనమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. మంగళవారం మౌలాలిలోని మనీషా కన్వెన్షన్ హాల్ లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అమీరుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ఇఫ్తార్ విందులో స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మత పెద్దలు కేటీఆర్ ను ప్రత్యేకంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, అన్ని మతాల పండుగలను సమానంగా గౌరవించడం తెలంగాణ సంస్కృతి అని కొనియాడారు. మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధికి మర్రి రాజశేఖర్ రెడ్డి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని, ప్రజలందరూ ఐక్యంగా ఉంటూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించాలని కోరారు.కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్పొరేటర్లు మరియు నియోజకవర్గ ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్ట్...

### నిందితుడిని అదుపులోకి తీసుకున్న సైబర్ క్రైమ్ అధికారులు



**శేరిలింగంపల్లి, (జనంసాక్షి) :** సామాజిక మాధ్యమాలలో అభ్యంతరకరమైన సమాచారాన్ని పోస్ట్ చేసినందుకు సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సైబర్ క్రైమ్ విభాగం పోలీసు అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం... గచ్చిబౌలి ప్రాంతంలో నివాసం ఉంటూ ఓ ప్రైవేట్ సంస్థకు సెక్యూరిటీ గార్డ్ గా పని చేస్తున్న కోటిపల్లి వెంకన్న ఈ మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాజీ భార్య అయిన రేణు దేశాయ్ కి సంబంధించిన ఓ రీల్ ను ఇన్స్టాగ్రామ్ లో గమనించాడు. సదరు రీల్ ను సాక్షి ఈ పేపర్ ద్వారా సేకరించి తన ఇన్స్టాగ్రామ్ ఖాతా నుండి ఇతర ప్రసారమాధ్యమాలకు అభ్యంతరకర వ్యాఖ్యానాలను జోడించి పంపడం జరిగింది. దర్యాప్తు క్రమంలో అభ్యంతరకరమైన కంటెంట్ గా గుర్తించి అదుపులోకి తీసుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు అతడి నుండి మరిన్ని వివరాలను రాబట్టారు. కోటిపల్లి వెంకన్న మాదాపూర్‌లో ఉన్నప్పుడు సైబర్ క్రైమ్ పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని అరెస్టుకు గల కారణాలను తెలియజేసి గచ్చిబౌలిలోని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వివాదాస్పద పోస్టును సామాజిక మాధ్యమంలో ప్రసారం చేసిన అతడి మొబైల్ ను గుర్తించి సైబర్ క్రైమ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సోషల్ మీడియా వినియోగదారులు బాధ్యతాయుతమైన ఆన్‌లైన్ ప్రవర్తనా నియమావళిని తప్పని సరిగా పాటించాలని, తాము పంపించే పోస్టులలో ఎలాంటి రెచ్చగొట్టే, అభ్యంతరకరమైన, మతవిద్వేషాలకు సంబంధించిన కంటెంట్ ఉండకుండా చూసుకోవాలని, సామాజిక విలువలను పాటిస్తూ విలువైన సమాచార పరంగా, వినోదాత్మకంగా ఉండే అంశాల పట్లనే ప్రజలు స్పందిస్తే బాగుంటుందని పోలీస్ అధికారులు సూచిస్తున్నారు.

## స్వాగత తోరణానికి మరమ్మతులు చేయండి



**మర్పల్లి (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలోని రైల్వే ట్రాక్ సమీపంలో ఏర్పాటుచేసిన స్వాగత తోరణం పాడైపోయింది. నాలుగు సంవత్సరాల కిందట ఏర్పాటు చేసిన స్వాగత తోరణం వర్షానికి తడిసి, ఎండలకు ఎండి పూర్తిగా తుప్పు పట్టి పోయింది. బోర్డుపై ఉన్న పేరు కూడా కనబడటం లేదు. ఇకనైనా దాన్ని కొత్త పెయింట్ వేయించి వాటిపై ఉన్న పేర్లను ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూలో మళ్ళీ రాయించాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

## గాలి కుంట నివారణ

### టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- రైతులు బీరు దాన వాడడం మనివేయాలి
- జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసరావు



**యాచారం, (జనంసాక్షి):** రైతులు తమ పశువులకు గాలికుంట నివారణ టీకాలు తప్పక వేయించాలని రంగారెడ్డి జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామంలో పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులందరు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ హైదరాబాద్ నందు మినరల్ మిక్సర్ కిలోకు 45 చొప్పున అందుబాటులో ఉందని అన్నారు. రైతులు బీరు దానను పశువులకు ఉపయోగించడం మానేసి వెటర్నరీ కాలేజి లో దొరికే దాన ను వాడాలని అన్నారు. నల్ల వెల్లి గ్రామం లో 38 ఆవులు, 63 గేదెలకు మొత్తం 7 మంది రైతులకు గాను 101 పశువులకు టీకాలు వేశారని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల పశువైద్యాధికారి డాక్టర్ రేఖ, వైద్యులు వీరారెడ్డి సి, జహంగీర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 25 వరకు రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి పోలప్ప



**బొంరాస్ పేట, (జనంసాక్షి):** యాసంగి 2025-26 సంవత్సరానికి గాను ఫిబ్రవరి 28 నాటికి భూభారతి పోర్టల్ లో రిజిస్ట్రేషన్ అయి నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన రైతులు రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పోలప్ప తెలిపారు.గతంలో రైతు భరోసా డబ్బులు పడుతున్న రైతులు ఎలాంటి పత్రాలు ఇవ్వాల్సిన అవసరం లేదని,వారి ఖాతాలో ఎప్పటిలాగానే యథావిధిగా డబ్బులు జమ అవుతాయి అన్నారు.నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు భరోసా దరఖాస్తు ఫారం,పట్టాదారు పాస్ పుస్తకము,ఆధార్ కార్డు,సేవింగ్ బ్యాంకు అకౌంట్ జిరాక్స్ లతో ఆయా గ్రామాల ఏఈవోలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## జై సేవాలాల్ విలేజ్ లెవల్ వాలీబా టోర్నమెంట్ లచ్చనాయక్ తండా



**మోమిన్ పేట (జనంసాక్షి):** లచ్చనాయక్ తండా గ్రామ సర్పంచ్ , ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో యూత్ యొక్క సహకారం తో చావాన్ జగదీష్ స్పాన్సర్ చేస్తూ రాజు, మహేందర్, సందీప్ ఆర్గనైజర్ గా వేవహరిస్తూ లచ్చనాయక్ తండాలో వాలీబాల్ టోర్నమెంట్ మార్చి 18 మరియు 19తేదీ లో నిర్వహించడం జరుగుతుంది కావున దీనికి ప్రోత్సహిస్తూ గ్రామ పెద్దలు అయినా సర్పంచ్. చావాన్ లక్ష్మి రాజు, ఉపసర్పంచ్ మేగవత్ లక్ష్మి చరణ్ సీంగ్ మరియు వార్డ్ మెంబెర్స్ అందరు కలిసి తండా క్రీడాకారులకు వాలీబాల్ సామాగ్రిని ప్రదానం చేసారు దీనికి గ్రామ పెద్దలు , యూత్ హాజరు కావడం జరిగింది. కావునా ఈ క్రీడా పోటీని అందరు కలిసి విజయవంతం చైయగలరాని అన్ని విలెజ్ నుంచి క్రీడాకారులు వచ్చి ఈ యొక్క టోర్నమెంట్ ని విజయవంతం చెయగలరు.

## శివపురి కాలనీలో సమస్యలపై బీఆర్ఎస్ పర్యటన

### వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్

**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** మణికొండ పరిధిలోని శివపురి కాలనీలో నిర్వహించిన "మీ సమస్య మా బాధ్యత" కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాలనీలో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ముఖ్యంగా కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక మురుగు బయటకు పొర్లిపోతున్నదని ప్రజలు తెలిపారు. డ్రైనేజీ లైన్లకు రక్షణ లేకపోవడంతో మాన్‌హోల్స్‌లో మట్టి చేరి తరచూ సమస్యలు వస్తున్నాయని చెప్పారు.లే అవుట్‌లో ఉన్న ఓపెన్ స్పేస్‌ను ఇప్పటివరకు మున్సిపాలిటీ స్వాధీనం చేసుకోలేదని, అక్కడ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని స్థానికులు కోరారు. విద్యుత్ సమస్యలలో భాగంగా రోడ్ నం.2 వద్ద ట్రాన్స్‌ఫార్మర్‌ను అప్‌గ్రేడ్ చేయాలని, కొన్ని చోట్ల ఓవర్‌హెడ్ కేబుల్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.. కాలనీలో పరిశుభ్రత లోపం, బుల్కాపూర్ నాళా చెత్తతో నిండిపోవడం, క్రిస్టియన్ సమాధి స్థలం వద్ద శుభ్రత లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని నివాసితులు వివరించారు. అదేవిధంగా సమీపంలోని ఆర్టీఏ కార్యాలయం కారణంగా తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని, కార్యాలయాన్ని ఇతర ప్రదేశానికి తరలించాలని కోరారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్ నాయకులు కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, ఏర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, జైరామ్, సుమనళిని, రాజేంద్ర ప్రసాద్, బొడ్డు శ్రీధర్, తిరుపతి, మంజు, దేవి ప్రియలు సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.

## రామంతాపూర్ భగాయత్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారాం

### బస్తీబాటలో పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, మార్చి 17 (జనంసాక్షి):** రామంతాపూర్ భగాయత్ ప్రాంతంలో త్వరలోనే సమగ్ర అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నట్లు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న మౌలిక సదుపాయాల సమస్యలను దృష్టిలో ఉంచుకుని సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు.బస్తీబాట కార్యక్రమంలో భాగంగా ఆయన రామంతాపూర్ భగాయత్ పరిధిలోని పలు కాలనీల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో మమేకమై వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ముఖ్యంగా రోడ్ల దుస్థితి, డ్రైనేజీ వ్యవస్థ లోపాలు, మురుగునీటి సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలుగా ఆయన దృష్టికి వచ్చాయి.కాలనీల్లో మౌలిక వసతుల అభివృద్ధికి తక్షణ చర్యలు తీసుకుంటామని, పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందిస్తామని పరమేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇతర అభివృద్ధి చెందిన కాలనీలకు సమానంగా రామంతాపూర్ భగాయత్ ప్రాంతాన్ని అభివృద్ధి పరచడం తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## మత సామరస్యానికి పత్రికగా రంజాన్



**కొడంగల్ ,మార్చి 17 (జనంసాక్షి):** మత సామరస్యానికి పత్రికగా రంజాన్ నిలుస్తుందని ముస్లింలు నిష్టతో ఉపవాస దీక్ష చేస్తారని కొడంగల్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము అన్నారు.కొడంగల్ మున్సిపాలిటీ 12 వార్డు గాంధీనగర్ లోని మైనారిటీ సోదరులకు రంజాన్ పండుగ కానుకగా ప్రభుత్వం వారు ఇచ్చే తోఫా దుస్తులు అందజేశారు.కార్యక్రమంలో మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం

### వద్ద అన్న ప్రసాద వితరణ

**శామీర్ పేట, మార్చి 17 (జనంసాక్షి) :** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళ వారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద శామీర్ పేటకు చెందిన యాస్కి శ్రీనివాస్ గౌడ్-విజయలక్ష్మి దంపతులు, యాస్కి రఘురామ్ గౌడ్, యాస్కి వంశీకృష్ణ గౌడ్ లు అన్న దానం చేపట్టారు. అలాగే శామీర్ పేట కు చెందిన కీ.శే. బత్తిని ఈశ్వర్ గౌడ్ కుటుంబ సభ్యులు, అలియాబాద్ కు చెందిన వియ్యాల లలిత, కుమారుడు వియ్యాల జగదీష్, శామీర్ పేటకు చెందిన డిజి వెంకటేష్ గౌడ్ వారి కుటుంబ సభ్యులు, కొల్తూర్ కు చెందిన సత్యనారాయణ గౌడ్, అన్నదానానికి సహకరించగా మురుగన్, తులసి, సిద్ధార్థ లు 25 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.



## నిరుపేద మైనార్టీలు సైతం పండుగను ఆనందంగా జరుపుకోవాలనేదే సీఎం రేవంత్ రెడ్డి ఆశయం



**బొంరాస్ పేట, మార్చి 17 (జనంసాక్షి):** రాష్ట్రంలోనే నిరుపేద మైనార్టీలు సైతం రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలనేదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయమని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్,మాజీ సర్పంచ్ అంజిల్ రెడ్డి అన్నారు.మంగళవారం ఏర్పుమల్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వం తరపున అందజేసిన తోఫాలను సర్పంచ్ బందేయ్యతో కలిసి మైనార్టీలకు అందజేశారు.మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ రాథోడ్,ఉపసర్పంచ్ తిరుపతయ్య,వార్డు సభ్యులు వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## తుంగతుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామెల్ దిష్టిబొమ్మ దగ్ధం

**హిందూ ధర్మాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం పట్ల నిరసన**



**బొంరాస్ పేట, (జనంసాక్షి):** హిందూ ధర్మాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేశారంటూ తుంగతుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామెల్ దిష్టిబొమ్మను మంగళవారం హైదరాబాద్ బీజాపూర్ 163వ జాతీయ రహదారి తుంకిమెట్ల గ్రామంలో మండల బిజెపి నాయకులు దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు బాబయ్య నాయుడు,నర్సింలు, ముకుందం, మల్లేశం, అనిల్, రాజు, శేఖర్, రవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## 2బిహెచ్‌కే కాలనీల్లో వాణిజ్య సముదాయాల వేలం

**మార్చి నెలాఖరు వరకు ఏర్పాట్లు పూర్తి చేయాలి : అదనపు కలెక్టర్ ఆదేశం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని 2బిహెచ్‌కే కాలనీల్లో నిర్మించిన వాణిజ్య సముదాయాలను వేలం పద్ధతిలో విక్రయించేందుకు అవసరమైన ఏర్పాట్లను మార్చి నెలాఖరు వరకు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమావేశంలో కాప్రా, నాచారం, దుండిగల్, గాజులరామారం ప్రాంతాల ఉప కమిషనర్లు, కీసర, నిజాంపేట్ ప్రాంతాల సహాయ కమిషనర్లు, అలియాబాద్, ఘట్‌కేసర్, కీసర, కుత్బుల్లాపూర్, కాప్రా ఉప రిజిస్ట్రార్ కార్యాలయాల అధికారులు, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థకు చెందిన 2బిహెచ్‌కే పర్యవేక్షణ అధికారులు, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు.జిల్లాలోని 16 2బిహెచ్‌కే కాలనీల్లో ఉన్న మొత్తం 992 వాణిజ్య సముదాయాలను వేలం ద్వారా విక్రయించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ వాణిజ్య సముదాయాల చదరపు అడుగుకు మార్కెట్ ధరను పరిశీలించి, ఆ ధరను కనీస ధరగా నిర్ణయించి వేలం ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. ముందస్తు హామీ సొమ్ము (ఇఎండీ)గా కనీస ధరలో 3 శాతం నుండి 10 శాతం వరకు జమ చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.వాణిజ్య సముదాయాల విక్రయం ద్వారా వచ్చే నిధులను ఆయా 2బిహెచ్‌కే కాలనీల అభివృద్ధి పనులకే వినియోగించాలనే నిబంధనలు ఉన్నాయని అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ కన్వీనర్‌గా, అదనపు కలెక్టర్ మరియు గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సభ్యులుగా ఉండే కమిటీ ద్వారా కనీస ధరను నిర్ణయించాలని అధికారులకు సూచించారు.




## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక - ఉచిత వైద్య శిబిరాలు ప్రారంభం

**వికారాబాద్ జిల్లా వైద్య అధికారి స్వర్ణ కుమారి..!!**



**నవాబుపేట్ (జనంసాక్షి):** ప్రజాపాలనా ప్రణాళిక 99 భాగంగానవాబుపేట మండల కేంద్రంలోని మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక భాగగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నవాబుపేట నందు మండల వైద్యాధికారి డాక్టర్ రోహిత్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వికారాబాద్ జిల్లా వైద్య అధికారి స్వర్ణకుమారి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. నవాబుపేట్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్న ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 24 గంటలు అందుబాటులో ఉంటుందని ప్రజలు ఏ సమస్య ఉన్న ఆసుపత్రికి అజరై డాక్టర్ సంప్రదించాలని వారు తెలిపారు. ఆస్పత్రిలో సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉంటుందని ప్రైవేటు హాస్పిటల్ కు వెళ్లకుండా ప్రభుత్వం నిర్మించిన ఆస్పత్రిలోని వైద్యస్ సదుపాయాలు అందుకోవాలని వారు తెలిపారు. వైద్య శిబిరంలో హాస్పిటల్‌లో ప్రజలకు కావలసిన మందులు ప్రైవేటు హాస్పిటల్కు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోని డాక్టర్లు, ఏఎన్ఎం, జైన్యంలో, వైద్య పరీక్షల అందిస్తారని వారు తెలిపారు. ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు పాడు చేసుకోకుండా ప్రైవేట్ ఆస్పత్రిలో ఉండే డాక్టర్లు వారు ఆర్ఎంపీలు వారికి ఏదో తెల్చి తెలియని వైద్య సదుపాయాలు నిర్వహిస్తున్నారు. అందుకని ప్రజలు తెలంగాణ ప్రభుత్వంలో ఎంబిబిఎస్ డాక్టర్లు అందుబాటులో ఉండి ప్రజలకు ఎల్లవేళల వైద్య పరీక్షలు నిర్వహించి వారికి సరిపడ స్కానింగ్లో ఎక్రేలు నిర్వహిస్తున్నారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులను పక్కనపెట్టి ప్రైవేట్ ఆస్పత్రికి వారు ఇచ్చే ఇంజక్షన్ డోస్ ఎక్కువ ఇంజక్షన్ ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నారు మొత్తం 310 పేషెంట్స్ వచ్చారు. అందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్వహించి గ్రామాల్లో సబ్ సెంటర్లను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. మంగళవారం నాడు హెల్త్ ఉచిత క్యాంపులు నిర్వహించి ప్రజలకు ఉన్న సమస్యలు రక్షించి వారికి సరిపడ మందులు అందజేస్తున్నారని వారు తెలిపారు. కంటి వైద్య పరీక్షలు, రక్తపరీక్షలు నిర్వహించినారు.ఇందులో గర్భిణీ స్త్రీళ్ళు 67 ఉన్నారు మరియు జనరల్ ఒపీ 130 మరియు పెడియాట్రిక్ 25 మరియు కంటికి 45, ఎముకలకు 55 మరియు రక్త పరీక్షలు 45 మందికి చేయడం జరిగింది. అదేవిధంగా వైద్య పరీక్షలు చేసినవారందరికీ ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగింది.ఈ క్యాంపును మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సమాచారం ఇచ్చి ప్రజలకున్న సమస్యను పరీక్షించి వారికి మందులు మెడిసిన్లు అందజేసినారు. ఉచిత క్యాంపు కార్యక్రమంలో పాల్గొన్న నవాబుపేట్ ఎంపీడీవో అనురాధ, గ్రామం పంచాయతీ కార్యదర్శి నవనీత గ్రామ సర్పంచ్ గాజులగూడ నరసింహారెడ్డి, మండల సర్పంచ్ అధ్యక్షుడు పోలీస్ బలవంత రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ భోజ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సూపర్వైజర్లు, ఏఎన్ఎం, జిఎన్ఎమ్, ఆశ వర్కర్లు ఆస్పత్రి సిబ్బంది వివిధ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కెమికల్ ప్రమాదాలపై కలెక్టరేట్‌లో మాక్ డ్రిల్

**ఎన్‌డీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 17 (జనంసాక్షి):** కర్మాగారాలు, పరిశ్రమల్లో జరిగే కెమికల్ పేలుళ్లు, వాయు లీకేజీలు లేదా ఇతర ప్రమాదాల సమయంలో గాయపడిన వారిని ఎలా రక్షించాలి, పరిస్థితిని ఎలా సాధారణ స్థితికి తీసుకురావాలనే అంశాలపై జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం ఆధ్వర్యంలో మంగళవారం మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లో మాక్ డ్రిల్ నిర్వహించారు.కెమికల్ పేలుడు జరిగినప్పుడు విడుదలయ్యే వాయు కాలుష్య ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని పరిస్థితులకు అనుగుణంగా తీసుకోవాల్సిన అత్యవసర చర్యలను మాక్ డ్రిల్‌లో ప్రత్యక్షంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎన్‌డీఆర్ఎఫ్ అధికారి గౌతం కుమార్ మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణ చికిత్స అందించేందుకు చేపట్టే చర్యలను వివరించారు. ప్రమాదాల సమయంలో వివిధ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని ఆయన తెలిపారు. ప్రమాద స్థలాల్లో ఎక్కువసేపు పనిచేసే సిబ్బంది తమ ఆరోగ్య భద్రత కోసం ప్రత్యేక కిట్లు, మాస్కులు, దుస్తులు, గ్లౌజులు ధరించడం అవసరమని సూచించారు. అలాగే బాధితులను రక్షించడమే కాకుండా తమను తాము ఎలా కాపాడుకోవాలో కూడా ప్రదర్శన ద్వారా వివరించారు.ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలపై ఎన్‌డీఆర్ఎఫ్ బృందం



అవగాహన కల్పించింది. మాక్ డ్రిల్‌లో ఉపయోగించిన క్లోరిన్ రసాయనం గురించి దశలవారీగా వివరణ ఇచ్చారు. ఎన్‌డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ, కర్మాగారాలు, వైద్య విభాగాల సమన్వయంతో ఈ మాక్ డ్రిల్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, అదనపు పోలీసు ఉప కమిషనర్లు వెంకట్ రెడ్డి, హనుమంతరావు, జిల్లా ఆదాయ అధికారి చంద్రావతి, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసు సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విపంచి ఫౌండేషన్ ఉగాది పురస్కారాలు 2026

**విపంచి ఫౌండేషన్ అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్**



**హయత్ నగర్, మార్చి 17 (జనంసాక్షి):** తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యం తో విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ పరాభవ నామ ఉగాది పురస్కారాలు 2026 సంవత్సరానికి గాను పురస్కార గ్రహీతలను ఎంపిక చేసినట్టుగా విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్, జూరీ కమిటీ అధ్యక్షుడు అందోజు నాగభూషణం, కమిటీ సభ్యులు గడ్డం సత్యనారాయణ, నరసింహచారి, వెంకటచారిలు తెలిపారు.

**అవార్డు గ్రహీతలు**

ఆచార్య ఏ ఏ ఎన్ రాజు హైదరాబాద్ జీవన సాఫల్య పురస్కారం - 2025, చలపాక ప్రకాష్, కవి, రచయిత, ఎడిటర్ రమ్య భారతి త్రైమాసిక పత్రిక, ప్రధాన కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ రచయితల సంఘం, తొర్ర రమేష్ సామాజిక పాత్రికేయులు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, తెలంగాణ, రాయపోలు అనంతనారాయణ సామాజిక విద్య హైదరాబాద్ తెలంగాణ, దాయం ఝాన్సీ రెడ్డి,గ్రామీణ గ్రంథాలయం, సూర్యాపేట జిల్లా తెలంగాణ, దేవిన శ్రీనివాస్ కళా రంగం తూర్పుగోదావరి జిల్లా ఆంధ్రప్రదేశ్. హైదరాబాదు లోని రవీంద్ర భారతి మొదటి అంతస్తు సమావేశం మందిరం నందు తేదీ 23 3 2026 సోమవారం మధ్యాహ్నం 1.30 ని. నుండి 5.00 వరకు ఉగాది పురస్కారాలు ఇవ్వబడునని అనుముల శ్రీనివాస్ తెలియజేశారు.

## జిహెచ్ఎంసి పీఆర్‌వో ఎం.దశరథం లోక్ భవన్‌కు ప్రెస్ సెక్రటరీగా బదిలీ



**ఖైరతాబాద్ , (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వ సమాచార, ప్రజాసంబంధాల శాఖలో కీలక మార్పు చోటుచేసుకుంది. ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసీ)లో పీఆర్‌వోగా డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. దశరథంను లోక్ భవన్‌కు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఆయనను గవర్నర్ కార్యాలయంలో ప్రెస్ సెక్రటరీగా నియమించారు. ఈ మేరకు ప్రత్యేక కమిషనర్ చి. ప్రియాంక ఐఏఎస్ ఆదేశాలు జారీ చేశారు.తక్షణమే బాధ్యతలు స్వీకరించాలని, జీహెచ్ఎంసీ కార్యాలయం నుంచి రిలీవ్ అయి లోక్ భవన్‌లో చేరాలని సూచించారు.